కూరగాయల విక్రయదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

మోడల్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి

- మార్కెట్‌లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, మార్చి 31: మోడల్ మార్కెట్‌తో చిరు వ్యాపారులకు ఉపాధి లభిస్తుందని, మార్కెట్‌లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని మోడల్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌ను ఆమె సందర్శించారు. వ్యాపారులతో మాట్లాడగా, ఆశించిన మేర ధర గిట్టుబాటు కావడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు. మోడల్ మార్కెట్‌లో నాన్ వెజ్ అమ్మకాలు అతి త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మూత్రశాలలు, తాగునీరు, విద్యుత్ దీపాల వంటి సమస్యలను వ్యాపారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా కూరగాయలు కొనుగోలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, ప్రతి మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ భవన సముదాయాలను అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. మున్సిపాలిటీ ప్రజల సౌకర్యార్థం ఒకే చోట అన్ని వసతులతో కూడిన మోడల్ మార్కెట్ ఉండడం గర్వకారణమన్నారు. రూ.3కోట్లతో నిర్మించిన మోడల్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్‌తో పాటు పట్టణ విస్తరణపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్ తరాలకు సరిపోయే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. మార్కెట్ పైభాగంలో మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరుగుతాయని సూచించారు. మార్కెట్ చుట్టూ ప్రహరీ, మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ఏకైక మున్సిపాలిటీ అయిన తొర్రూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే విప్లవాత్మక మార్పులకు పూనుకున్నదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, కౌన్సిలర్లు, తునం రోజా ప్రభుదాస్, బుసాని రాము, శంకర్, అనిల్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల: పట్టుకున్న గుడుంబాను చూపుతున్న పోలీసులు

గుడుంబా స్థావరాలపై దాడులు

గార్ల, మార్చి31: మండలంలోని శేరిపురం గ్రామంలో గుడుంబా స్థావరాలపై ఆదివారం గార్ల– బయ్యారం సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. ఎస్సై జీనత్‌కుమార్ కథనం ప్రకారం.. శేరిపురం గ్రామంలో పోలీసులు 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. అదే గ్రామానికి చెందిన గుగులోత్ హమాలి ఇంటో ఏడు లీటర్ల గుడుంబాను పట్టుకొని కేసు నమోదు చేశారు. అక్రమంగా గుడుంబా తయారు చేసిన భద్రాజి, కాలు, సక్కీ అనే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో పోలీసులు మంగీలాల్, శ్రీనివాస్, రాము, భద్రు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కురవిలో..

కురవిలో..

కురవి : మండలంలోని నేరడ శివారు కాకులబోడుతండాలో గుడుంబా స్థావరాలపై ఆదివారం కురవి ఎస్సై గోపి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా, నల్లబెల్లాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, గుడుంబా, నల్లబెల్లం వ్యాపారం చేసేవారు మానుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.

NTW-323227

LEASE/ RENT

★HNK, అదాలత్ నుండి K.L.N రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్ (S.V.కాలనీ) రోడ్ నెం.5, 4 అంతస్థుల భవనం, ప్రతి ఫ్లోర్ 1650 Sft కిరాయి / లీజ్ కి ఇవ్వబడును. (New బిల్డింగ్) సంప్ర॥ సెల్ : 9502879612

KMM-11619

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

దంతాలపల్లిలో..

గుడుంబా స్థావరాలపై యువకుల దాడి

దంతాలపల్లి, మార్చి 31 : మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామ శివారు సింగితండాలో గుడుంబా గుప్పుమంటున్నది. అరికట్టాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోక పోవడంతో ఆదివారం తండా వాసులే గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. మూడు ఇండ్లలో నిల్వ ఉంచిన మూడు డ్రమ్ముల బెల్లం పానకం, ఐదు లీటర్ల గుడుంబాను ధ్వంసం చేశారు. గుడుంబాను అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు, పోలీసులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే స్థానిక యువకులు చెబుతున్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి గుడుంబా తయారు చేస్తున్న వారిపై, వారికి సహకరిస్తున్న పోలీసులు, ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రమేశ్, భూక్యా వెంకన్న, బానోత్ రవి, కృష్ణ, సునీత, పద్మ, బుజ్జి, రంగమ్మ పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడి ఎన్నిక

చిన్నగూడూరు, మార్చి 31 : ప్రెస్ క్లబ్ చిన్నగూడూరు నూతన అధ్యక్షుడి ఎన్నిక ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన జీ శ్రీనివాస్‌ను మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పంట ఎండి.. కడుపు మండి

ఐదు ఎకరాల వరి పొలాన్ని పశువులకు వదిలిన రైతు

పెద్దవంగర, మార్చి 31 : ఐదు ఎకరాల్లో వేసిన వరి పంట కళ్ల ముందే ఎండిపోతుండడంతో ఆ రైతు కడుపు మండింది. పొట్టదశకు వచ్చిన పొలం సాగు నీళ్లు లేక మాడిపోతుండడంతో చేసేదేమీ లేక పశువులకు మేతగా వదిలాడు. పెద్దవంగర మండలం బొమ్మకల్లు గ్రామానికి చెందిన రైతు పొడిశెట్టి శ్రీనివాస్ తన సొంత భూమి 1.20 ఎకరాలతో పాటు కౌలు తీసుకున్న మూడు ఎకరాల్లో వరి వేశాడు. దాదాపు రూ.1.50లక్షల పెట్టుబడి పెట్టాడు. మొదట బాగానే ఉన్నా వరి పొట్ట దశకు రాగానే నీళ్లు అందక ఎండిపోతున్నది. పక్కనే పాలేరు వా గు ఉన్నా చుక్క నీరు లేక వ్యవసాయ బావి, చెరువులో నీరు అడుగంటింది. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతు శ్రీనివాస్ పొలాన్ని మొత్తం పశువుల మేతకు వదిలాడు. చెరువులో ఉన్న కొద్దిపాటి నీటిని పంట పొలాలకు అందించాలని, నీరు బయటికి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, కలెక్టర్‌ను కోరినా ఫలితం లేకుండా పోయిందని రైతు ఆవేదనతో తెలిపారు.

బొమ్మకల్లు గ్రామంలో వరిపొట్ట దశలో నీళ్లు లేక ఎండిపోయిన పంటను పశువులకు మేపుతున్న పొలాన్ని చూపుతున్న రైతు శ్రీనివాస్

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, మార్చి 31 : గ్రామాల్లోని నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని ఉమ్మడి మాధవాపురంగ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని పలు కాలనీల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. డ్రైనేజీలు, రోడ్డు విస్తరణ వంటి పనులు సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గ్రామ సమస్యలపై కమిటీలు ఏర్పాటు చేసుకొని పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్ వంటి పథకాల్లో మొదట అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం కాలనీలను సందర్శించి, అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మద్ది వెంకటరెడ్డి, రవి, బీ వీరన్న, రాజేందర్, అంజయ్య, చంద్రయ్య, లింగన్న, తిరుతయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పార్లమెంట్ ఎన్నికలకు ప్రజలు సహకరించాలి

సీఐ ఉపేందర్‌రావు

డోర్నకల్, మార్చి 31 : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతవా తావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని ఉయ్యాలవాడ, అమ్మపాలెం, రాజుతండా, బంజార గ్రామాల్లో కేంద్ర బలగాలతో రూట్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా కేంద్ర బలగాలతో గ్రామాల్లో రూట్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై తిరుపతి, మిలటరీ బలగాలు పాల్గొన్నాయి.

కేంద్ర బలగాలతో కవాతు

గార్ల: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్సై జీనత్ కుమార్ కోరారు. ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని మర్రిగూడెం, మద్దివంచ గ్రామాల్లో 40 మంది సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తూ, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుల్స్ మంగీలాల్, శ్రీనివాసరావు, సిరాజ్‌పాషా, రాము, 40 మంది సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

డోర్నకల్ : రూట్ మార్చ్ నిర్వహిస్తున్న సీఐ ఉపేందర్ రావు, కేంద్ర పారా మిలటరీ బలగాలు

సమన్వయ సమావేశంలో రగడ

- కాంగ్రెస్‌లో తారాస్థాయికి చేరిన వర్గపోరు..
- సమన్వయ కమిటీ వేయకుండానే సమావేశం వాయిదా

బయ్యారం, మార్చి 31 : పార్లమెంట్ ఎన్నికల కోసం ఆదివారం బయ్యారం మండలంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం రచ్చ రచ్చగా మారింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు తారాస్థాయికి చేరాయి. పాత కాంగ్రెస్ నాయకులు ఒక వర్గంగా, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన నాయకులు మరో వర్గంగా ఏర్పడి, ఎవరికి వారే ఆధిపత్యంతో కోసం ఆరాటపడుతున్నారు. రెండు వర్గాల మధ్య చాలాసార్లు బహిరంగంగానే వాగ్వాదం జరగడం ఇక్కడి ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారింది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం పోరిక బలరాం నాయక్‌ను ప్రకటించింది. ఇటీవల మండల పర్యటనకు వచ్చిన ఎంపీ అభ్యర్థి, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య రెండు వర్గాల మధ్య సమన్వయం లేకపోవడాన్ని గమనించి, సమన్వయ కమిటీ వేసుకోవాలని సూచించారు. కాగా, ఆదివారం బయ్యారం శివారులోని వీరారెడ్డి మామిడితోటలో సుమారు 40 మంది కాంగ్రెస్ నాయకులు సమావేశమయ్యారు. పార్టీ విషయాలు చర్చిస్తున్న క్రమంలో ఇరు వర్గాలకు చెందిన నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పార్టీని నమ్ముకొని ఎప్పటినుంచో ఉంటున్నామని, తమపై ఆధిపత్యం చెలాయిస్తే ఎలా అని.. పాత కాంగ్రెస్ నాయకులు, గత ఎన్నికల్లో గెలుపు కోసం కీలకంగా పని చేశామని, పార్టీలో తమకు సముచిత గుర్తింపు ఉండాలని కొత్త కాంగ్రెస్ నాయకులు వాదనకు దిగినట్లు సమాచారం. సుమారు గంటపాటు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. ఇరువర్గాల మధ్య సమన్వయం కుదరకపోవడంతో కమిటీ వేయకుండానే సమావేశాన్ని వాయిదా వేశారు.

ఐదుగురు ఇన్విజిలెటర్ల సస్పెన్షన్!

గూడూరు, మార్చి 31 : పదో తరగతి పరీక్షల్లో చివరి రోజు విధులు నిర్వర్తించిన ఐదుగురు ఉద్యోగులను విద్యాశాఖ జిల్లా అధికారి శనివారం సస్పెండ్ చేసినట్లు విశ్వనీయ సమాచారం. 10వ తరగతి పరీక్షల్లో భాగంగా చివరి రోజు మండలంలోని ఓ పరీక్షా కేంద్రాన్ని విద్యాశాఖ అధికారి సందర్శించారు. అక్కడ నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు ఇన్విజిలెటర్లు తమ హ్యాండ్ బ్యాగులో సెల్ ఫోన్లు పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లినట్లు గమనించి ఇద్దరు డిపార్ట్‌మెంటల్ అధికారులు, ముగ్గురు ఇన్విజిలెటర్లు మొత్తం ఐదుగురిని సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై ఆదివారం విద్యాశాఖ ఉన్నతాధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందించలేదు.

డీఈవో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు : జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు

ఎస్టీ ఉద్యోగులపై డీఈవో పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శనివారం రోజు మహిళా టీచర్లు వ్యక్తిగతంగా ఉపయోగించుకునే హ్యాండ్ బ్యాగులను చెక్ చేయడంతోపాటు వారిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ నుంచి డీఈవోకు నోటీసులు జారీ చేస్తామని తెలిపారు.

కృపాకర్‌రాజుకు అయ్యప్ప సేవారత్న అవార్డు

తొర్రూరు, మార్చి 31: శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం పుష్పగిరి పీఠాధిపతులతో పాటు, కేంద్ర మంత్రి జీ కిషన్‌రెడ్డి చేతులమీదుగా తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన కొనుగంటి కృపాకర్‌రావుకు అయ్యప్ప సేవారత్న అవార్డు అందజేసి, సన్మానించారు. మూడు దశాబ్దాలుగా అయ్యప్ప సేవకుడిగా గుర్తింపు పొందారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సేవకే అంకితమైన తనకు అయ్యప్ప సేవారత్న అవార్డు ప్రకటించిన రాష్ట్ర అయ్యప్ప సేవార్థి నిర్వాహకులకు, సహకరించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరాచారి, కుమారస్వామి, బ్రహ్మం, పాశం రమేశ్, సుధాకర్, శ్రీకాంత్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కృపాకర్‌రాజుకు అయ్యప్ప సేవారత్న అవార్డును అందజేస్తున్న పుష్పగిరి పీఠాధిపతులు

జగ్గుతండాలో గేట్‌వాల్వ్ లీకేజీతో అపరిశుభ్రంగా మారిన పరిసరాలు

అధ్వానంగా జగ్గుతండా

బయ్యారం, మార్చి 31: బయ్యారం మండలంలోని జగ్గుతండాలో పరిసరాలు అధ్వానంగా మారి కంపు కొడుతున్నాయి. దీంతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో రహదారులపై చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. వాటర్ ట్యాంక్ సమీపంలోని గేట్‌వాల్వ్ వద్ద పెద్ద ఎత్తున నీరు లీక్ అవుతోంది. నీరు వృథాగా పోవడంతోపాటు పరిసరాలు బురదమయంగా మారాయి. ఈగలు, దోమలు వ్యాప్తి చెందిస్థానికులు జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇండ్ల మధ్య నిలిచి మురుగు నీరు

ఇల్లు లేకపోవడంతో టెంట్ కిందే ఉన్న దేవేందర్, అఖిల, అమర్

అనాథలయ్యారు..

- అనారోగ్యంతో తండ్రి, ప్రమాదవశాత్తు తల్లి మృతి
- నిల్వ నీడ లేక బిక్కుబిక్కుమంటున్న చిన్నారులు
- ఆదుకోవాలని వేడుకోలు

కేసముద్రం, మార్చి 31 : కాలం కాటేసింది.. విధి ఆ చిన్నారుల జీవితంతో ఆటలాడుకున్నది. చిన్నతనంలోనే అమ్మానాన్నలను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు. ఉండడానికి ఇల్లు లేక, చూసుకోవడానికి నా అన్న వారు లేక బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు కేసముద్రం మండలం ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన ముగ్గురు చిన్నారులు. వివరాల్లోకి వెళితే.. కేసముద్రం మండలంలోని ఎన్టీఆర్‌నగర్ కాలనీకి చెందిన ధర్మికి నర్సంపేటకు చెందిన శోభతో కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు దేవేందర్, అమర్, అఖిల ఉన్నారు. కేసముద్రం నుంచి ఉపాధి కోసం నర్సంపేటకు వెళ్లి కూలి పని చేస్తూ జీవనం సాగించారు. ధర్మి అనారోగ్యంతో ఎనిమిది నెలల క్రితం మృతి చెందాడు. తల్లి శోభ కూలి పనులు చేస్తూ పిల్లలను పోషించింది. కొద్ది రోజుల క్రితం ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో శోభ తీవ్రంగా గాయపడింది. దీంతో దేవేందర్, అమర్, అఖిల చదువు మానేసి కూలి పనులు చేస్తూ తల్లిని పోషించారు. కాగా, చికిత్స పొందుతూ 5 రోజుల క్రితం ఆమె కూడా మృతి చెందడంతో మృతదేహాన్ని స్వగృహానికి తీసుకొచ్చారు. తల్లిదండ్రులు మృతి చెందడం, అమ్మమ్మ, నాయనమ్మ, తాత కూడా గతంలోనే మృతిచెందడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. వారికి ఉండడానికి ఇల్లు లేకపోవడంతో ఖాళీ స్థలంలోనే టెంట్ వేసి తల్లి కర్మకాండలు జరిపించారు. అనాథలుగా మారిన తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

మృతుడి కుటుంబానికి సాయం

కేసముద్రం, మార్చి 31 : మండలంలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన దుర్గం శోభ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆమె కుటుంబానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆదివారం 50కిలోల బియ్యం అందజేశారు. శోభ భర్త దుర్గయ్య కూడా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఇద్దరు కుమారులు దేవేందర్, అమర్, కుమార్తె అఖిల ఉండగా, వారి చదువుకు ఆర్థికంగా సహకారం అందిస్తానని తెలిపారు. సామల నర్సయ్య, రాజా, వీరేందర్, శ్రీను, సురేందర్, చిట్ల రవి, లక్ష్మణ్, సారయ్య, నిఖిల్, శ్రీనాథ్, మహేశ్, శేఖర్, యాకూబీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీసులు

కేసముద్రం, మార్చి 31: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మహబూబాబాద్ డీఎస్పీ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేశారు. కొంతమంది ప్రయాణికుల బ్యాగులు, అనుమానిత ప్రదేశాలను పరిశీలించారు. డీఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గలుపె లక్ష్యంగా పని చయాలి

పెద్దవంగర, మార్చి 31 : ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం వరంగల్ కేఎల్ఎన్ చింతగట్టు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరవుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్యశర్మ, నాయకులు శ్రీనివాస్, వెంకన్న, విజయ్‌పాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, భిక్షపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

దళిత యువకుడిపై దాడి అమానుషం

కొత్తగూడ, మార్చి 31 : వంకాయల కార్తీక్ అనే దళిత యువకుడిపై జరిగిన దాడి అమానుషమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ)రాష్ట్ర కార్యదర్శి శ్రీశైలం అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడ మండలం గుంజేడు గ్రామ శివారులోని చిట్యాలగడ్డకు చెందిన కార్తీక్ అనే దళిత యువకుడు డీజే సామగ్రి అపహరించాడనే నెపంతో పొగుళ్లపల్లికి చెందిన గద్ద అశోక్, కమ్మ హరీశ్, వట్టం నాగరాజు అత్యంత కిరాతకంగా దాడి చేశారన్నారు. వెంటేనే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు యుగేంధర్, మంగన్న, పోతుగంటి వెంకన్న, సమ్మన్న పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడి ఒకరి మృతి

డోర్నకల్, మార్చి 31 : రైలు నుంచి జారి పడి ఒకరు మృతి చెందిన ఘటన డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం జరిగింది. జీఆర్‌పీ ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. డోర్నకల్ రైల్వే స్టేషన్ నం. 463/28–30 డౌన్‌లైన్ వద్ద సుమారు 40 నుంచి 45 సంవత్సరాలు కలిగిన వ్యక్తి రైలు నుంచి జారి పడి మృతి చెందాడు. అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. మృతదేహాన్ని శ్రీ అన్నం సేవా ట్రస్ట్ చైర్మన్ శ్రీ అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మం ఏరియా వైద్యశాలకు తరలించారు. డోర్నకల్ స్టేషన్‌మాస్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు డోర్నకల్ జీఆర్పీ పోలీసులకు సమాచారమివ్వాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

బైక్‌ను ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

గీసుగొండ, మార్చి 31 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మండలంలోని మచ్చాపురం శివారు నర్సంపేట–వరంగల్ ప్రధాన రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సీఐ పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సంపేట పట్టణానికి చెందిన పెయింటర్ మడికొండ ప్రభాకర్(27), డిగ్రీ విద్యార్థి ఇమ్మడి సామ్యేల్ (21) శనివారం సాయంత్రం బైక్‌పై వరంగల్‌లో ఉంటున్న తమ బంధువు ఇంటికి వెళ్లారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున నర్సంపేటకు వస్తున్నారు. ఈ క్రమంలో వెనుక నుంచి గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనదారులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై జానీపాషా సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించారు. ప్రభాకర్ సోదరుడు రంజిత్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. రోడ్డు సైడ్ ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామని, ప్రమాదానికి కారణమైన వాహనదారుడిని త్వరలో పట్టుకుంటామని తెలిపారు.